TELANGANA OPEN SCHOOL SOCIETY

MODEL QUESTION PAPER

SSC

aglasem.com

మాదిరి ప్రశ్నాపత్రం

205 (TS)

ఎస్.ఎస్.సి. (TOSS)

రిజిస్ట్రేషన్ నం. : .....

(A)

తెలుగు

పార్టు - ఎ & బి

సమయం : 3 గంటలు

మొత్తము మార్కులు : 100

పార్టు - ఎ

సమయం : 2½ గంటలు

మార్కులు : 75

*సూచనలు : 1) పార్టు ఎ లోని అన్ని ప్రశ్నలకు సమాధానాలు మీకు ఇవ్వబడిన **జవాబు** పత్రంలోనే రాయండి.*

*2) సమాధానం రాసే ప్రశ్న యొక్క **సంఖ్య**ను సరిగా సూచించండి.*

*3) సమాధానంలో **కొట్టివేతలు** లేకుండా స్పష్టంగా రాయండి.*

I. 1) కింది పద్యాల్లో **ఒకదానికి** ప్రతిపదార్థం, తాత్పర్యం రాయండి. **(1×5=5 మార్కులు)**

అ) దానము సేయగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైన పరోపకారమునకై యొక దిక్కున దెచ్చియైన నీ
బూనును ; మేఘ డంబుధికి బోయి జలంబుల దెచ్చి యీయడే
వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా !

లేదా

ఆ) నిన్నున్ మెచ్చురు నీతి పాఠ మహిమ న్నీ తోడి దైత్యార్భకుల్
గన్నారన్నియుఁ జెప్ప నేర్తురు గదా ! గ్రంథార్థముల్ దక్షు లై
యన్నా ! యెన్నడు నీవు నీతిమతి వౌదంచున్ మహా వాంఛతో
నున్నాఁడ న్ననుఁ గన్న తండ్రి ! భవదీయోత్కర్షముం జూప వే ?

II. కింది ప్రశ్నలకు **అయిదు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(2×5=10 మార్కులు)**

2) గాంధీజీ వ్యక్తిత్వాన్ని గురించి వివరించండి.

3) జన్మభూమి గొప్పతనాన్ని రాయప్రోలు సుబ్బారావు ఎలా వివరించారు ?

III. కింది ప్రశ్నలకు **రెండు, మూడు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(2×3=6 మార్కులు)**

4) శ్రీ రాముడు విల్లు ఎలా ఎక్కుపెట్టాడు ?

5) తుల్యభాగునికి ఆ పేరు ఏ విధంగా సరిపోతుంది ?

P.T.O.

schools.aglasem.com
aglasem.com

IV. కింది ప్రశ్నలకు **అయిదు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(2×5=10 మార్కులు)**

6) కొంగ తనను కాపాడటం లేదని ఎండ్రి ఏ విధంగా గ్రహించింది ?

7) 'ఎన్నికల భాగోతం'లో చెప్పిన అంశాలని నీ జీవితంలో ఎలా ఉపయోగించుకొంటావు ?

V. కింది ప్రశ్నలకు **రెండు, మూడు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(2×3=6 మార్కులు)**

8) శాస్త్ర దృష్టి మానవులకు ఎందుకు అవసరమో వివరించండి.

9) భాషను నిత్య జీవితంలో ఎలా ఉపయోగిస్తారో తెల్పండి.

VI. కింది ప్రశ్నల్లో **ఒకదానికి అయిదు, ఆరు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(1×5=5 మార్కులు)**

10) పార్వతీశం ఇంగ్లండు ప్రయాణానికి ఏ ఏ వస్తువులు అవసరమని భావించాడు ?

లేదా

పార్వతీశం రైలు ప్రయాణంలో ఒక హాస్య సన్నివేశాన్ని గురించి రాయండి.

VII. కింది ప్రశ్నలకు **రెండు, మూడు** వాక్యాల్లో జవాబులు రాయండి. **(3×3=9 మార్కులు)**

11) పార్వతీశం తన సామానును గొలుసుకు కట్టడం ద్వారా మీరేం గ్రహించారు ?

12) స్నేహితుడు పార్వతీశానికి ఏమని హితోపదేశం చేశాడు ?

13) చెన్నపట్నం సత్రంలో భోజన సన్నివేశంలో పార్వతీశం గమనించిన అంశాలేవి ?

VIII. కింది అంశాల్లో **ఒక** దానిని గురించి **పన్నెండు** పంక్తుల్లో రాయండి. **(1×5=5 మార్కులు)**

14) అ) దూరదర్శన్

ఆ) మాతృభాషలో విద్యాబోధన.

IX. కింద పేర్కొన్న లేఖల్లో **ఒకదానికి** సమాధానం రాయండి. **(1×5=5 మార్కులు)**

15) అ) నీకు నచ్చిన ప్రదేశాన్ని గురించి మిత్రునికి లేఖ రాయండి.

ఆ) మీ వీధిలోని పారిశుధ్య సమస్యను గూర్చి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

X. కింద ఇవ్వబడిన రచయితలలో **ఒకరిని** గురించి **మూడు, నాలుగు** వాక్యాలు రాయండి. **(1×2=2 మార్కులు)**

16) అ) పానుగంటి లక్ష్మీనరసింహారావు

ఆ) ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ

schools.aglasem.com
aglasem.com

XI. కింది పాదాన్ని **గణ** విభజన చేసి ఏ పద్యపాదమో తెలపండి. **(1×3=3 మార్కులు)**

17) వెలుతురు బాకు తాకిడికి విచ్చిన చిక్కని కాళరాత్రి గుం

XII. కింది వాక్యాలను **సంయుక్త** వాక్యంగా మార్చి రాయండి. **(1×2=2 మార్కులు)**

18) రాముడు అడవికి వెళ్ళాడు.
లక్ష్మణుడు అడవికి వెళ్ళాడు.

XIII. కింది పద్య పాదంలోని **అలంకారాన్ని** గుర్తించండి. **(1×2=2 మార్కులు)**

19) బంగరు పులుగుల వలె మబ్బులు విరిసినవి.

XIV. కింది జాతీయానికి అర్థం రాసి, **సొంత** వాక్యంలో ఉపయోగించండి. **(1×2=2 మార్కులు)**

20) స్వస్తి చెప్పడం.

XV. కింది పద్యానికి **భావం** రాయండి. **(1×3=3 మార్కులు)**

21) గంగి గోవు పాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తి గలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ !

aglasem.com
schools.aglasem.com
aglasem.com

205 (TS)

ఎస్.ఎస్.సి. (TOSS) రిజిస్ట్రేషన్ నం. : .....

(B)

తెలుగు

పార్టు - బి

సమయం : 30 నిమిషములు మార్కులు : 25

సూచనలు : 1) ప్రశ్నాపత్రంలోని పార్ట్-బి క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు దానిలోనే సమాధానాలను రాయండి.

2) పార్ట్-బి పత్రాన్ని సమాధాన పత్రానికి తప్పనిసరిగా జతచేయండి.

3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

I. కింది ప్రశ్నలకు **నాలుగు** సమాధానాలు ఇవ్వటం జరిగింది. **సరైన** సమాధానాన్ని సూచించు అక్షరాన్ని ప్రశ్నకెదురుగా ఉన్న **బ్రాకెట్‌లో** రాయండి. **(4×1=4 మార్కులు)**

1) 'వన్నె' అనగా అర్థం ( )

అ) రంగు ఆ) రుచి ఇ) వాసన ఈ) వస్త్రం

2) 'నన్నయభట్టు' బిరుదు ఏది ? ( )

అ) ఆదికవి ఆ) కవిబ్రహ్మ ఇ) శంభుదాసుడు ఈ) సహజకవి

3) 'లలిత కళలు' ఎన్ని ? ( )

అ) 2 ఆ) 3 ఇ) 4 ఈ) 5

4) 'మంచి అన్నది పెంచుమన్నా' అన్న కవి ఎవరు ? ( )

అ) జాషువా ఆ) గురజాడ ఇ) రాయప్రోలు ఈ) కృష్ణశాస్త్రి

II. కింది ఖాళీలను పూరించండి. **(4×1=4 మార్కులు)**

5) గాంధీజీ దృష్టిలో _____ మాధవసేవ.

6) కృష్ణరాయల సభాభవనం పేరు _____

7) దుర్గాబాయి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో _____ అనువాదకురాలిగా పని చేసింది.

8) గిరిజనుల ప్రధాన వృత్తి _____

P.T.O.

aglasem.com
schools.aglasem.com

III. క్రింది వాటిని రాయండి. **(11×1= 11 మార్కులు)**

9) 'గుణము' అనే పదానికి వికృతి _____

10) 'తేడు' అనే పదానికి ప్రకృతి _____

11) 'పుత్రుడు' అనే పదానికి పర్యాయపదాలు _____

12) 'మిత్రుడు' అనే పదానికి నానార్థాలు _____

13) 'భూరుహం' అనే పదానికి వ్యుత్పత్త్యర్థం _____

14) 'విద్య' అనే పదానికి వ్యతిరేక పదం _____

15) జల + ఆవరణం (కలిపి–సంధి పేరు రాయండి) _____

16) 'కనుమరుగవుతున్న' అనే పదాన్ని విడదీసి, సంధిపేరు రాయండి _____

17) 'కోటి గుణములు' అనే పదంలోని సమాసం పేరు రాయండి _____

18) 'సుభద్ర యొక్క కళ్యాణం' ఈ విగ్రహ వాక్యాన్ని సమాసంగా మార్చి రాయండి _____

19) గాలి నీరు నేల ఇవన్నీ పర్యావరణంలో భాగాలే.
(పై వాక్యంలో విరామ చిహ్నాల్ని గుర్తించండి).

IV. 20) కింది పదాలను **నిఘంటు** క్రమంలో రాయండి. **(2)**

నన్నయ _____

పెద్దన _____

నారాయణ రెడ్డి _____

శ్రీశ్రీంద్ర _____

aglasem.com
schools.aglasem.com

V. 21) కింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **(4×1=4 మార్కులు)**

నన్నయ భట్టు రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. 11 వ శతాబ్దానికి చెందినవాడు. 'ఆంధ్రశబ్ద చింతామణి' అనే వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథం జన వ్యవహారంలోని తెలుగు భాషకు కావ్య భాషా నిర్మాణాన్ని అందించింది. తదుపరి 'ఆంధ్ర మహాభారతం' రచించడానికి పూనుకొన్నాడు. అందులో 'ఆది-సభా' పర్వాలను, అరణ్య పర్వంలోని మూడున్నర ఆశ్వాసాలను రచించాడు. 'ఆది కవి'గా ప్రసిద్ధి పొందాడు. ఇలా నన్నయ భట్టు వదిలిన భారతాన్ని తిక్కన-ఎఱ్ఱనలు పూర్తి చేశారు. తెలుగు సాహిత్యంలో వీరి ముగ్గురిని 'కవిత్రయంగా' పిలవటం జరిగింది.

ప్రశ్నలు :

1) 'నన్నయ భట్టు' ఎవరి ఆస్థాన కవి ?

జ.

2) 'నన్నయ భట్టు'కి ఉన్న బిరుదు ఏమిటి ?

జ.

3) 'నన్నయ భట్టు' భారతంలో ఎంత వరకు రచించాడు ?

జ.

4) తెలుగు సాహిత్యంలో 'కవిత్రయం'గా పేరొందిన కవులు ఎవరు ?

జ.

schools.aglasem.com
AglaSem Earn while Learn Program. Send your papers and get paid.
Contact: support@aglasem.com
aglasem.com